క్లుప్తంగా

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంకన్న

నకిరేకల్ : బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కట్టంగూరు మండలం మునుకుంట్ల గ్రామానికి చెందిన మండల వెంకన్న నియమితులయ్యారు. ఈమేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారని నకిరేకల్‌లో సోమవారం వెంకన్న తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్

నల్లగొండ: లయన్స్ క్లబ్ నల్లగొండ నోబుల్ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ మండలంలోని పెద్దసూరారంలో సూర్యాపేట లయన్స్ క్లబ్ సహకారంతో 90 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు చేశారు. 15 మందిని కంటి ఆపరేషన్ చేయించడానికి సూర్యాపేట లయన్స్ క్లబ్‌కు తీసుకెళ్లారు. కార్యక్రమంలో లయన్ రేపాల మదన్‌మోహన్, కేవీ ప్రసాద్, చిలుకూరి రామకృష్ణ, నోబెల్ అధ్యక్షుడు తంతనపల్లి సైదులు, అనురాధ, కృష్ణ, బుర్రి శేఖర్, కొండేటి రవీందర్ పాల్గొన్నారు.

జిల్లా కమిటీ ఎన్నిక

నకిరేకల్ : తెలంగాణ మీసేవ ఫెడరేషన్ జిల్లా నూతన కమిటీని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరా శంకర్ ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా నకిరేకల్‌కు చెందిన వాసుదేవుల క్రాంతికుమార్‌రెడ్డి ఎన్నికయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాసం కీర్తన, గౌరవ అధ్యక్షుడిగా అబ్దుల్ రహీం, ఉపాధ్యక్షులుగా రమావత్ రాజా, దొమ్మాటి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులుగా జగదీష్, అక్కెనపల్లి ఓంప్రసాద్, కోశాధికారిగా కొత్త సంతోష్‌రెడ్డి ఎన్నికయ్యారు.

చిట్టీల పేరుతో మోసం చేసిన వ్యక్తికి జైలు శిక్ష

రామగిరి(నల్లగొండ): చిట్టీల పేరుతో మోసం చేసిన వ్యక్తికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ స్పెషల్ మొబైల్ కోర్టు జడ్జి కే.సౌందర్య సోమవారం తీర్పు వెల్లడించారు. నల్లగొండ మండలం మర్రిగూడ గ్రామానికి చెందిన పుట్ట యాదయ్య వెంకటరమణ చిట్స్ పేరుతో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన దాదాపు 500 మంది నుంచి సుమారు రూ.4 నుంచి 5 కోట్ల వరకు వసూలు చేశాడు. చిట్టి డబ్బులు చెల్లించకుండా ఇల్లు వదిలి పారిపోయాడు. మర్రిగూడ గ్రామానికి చెందిన బాధితుడు గుమ్మల శేఖర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు అప్పటి నల్లగొండ రూరల్ ఎస్ఐ మోతీరాం.. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్‌కిశోర్ కేసు నమోదు చేశారు. దర్యాప్తు పూర్తిచేసి అనంతరం కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసి సరైన సాక్ష్యాలతో నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాధురి వాదనలతో ఏకీభవించిన జడ్జి సౌందర్య.. నిందితుడిని దోషిగా నిర్ధారించి, సంవత్సరం జైలుశిక్ష రూ.10 వేల జరిమానా విధించారు. నిందితుడికి శిక్ష పడేవిధంగా చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ మోతీరాం, సీఐ ఆనంద్ కిశోర్, సైదాబాబు, నవీన్‌కుమార్‌లను ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అభినందించారు.

నర్సప్ప కుంటకు గండి



వృథాగా పోతున్న నీరు

తిప్పర్తి : మండలంలోని దుప్పలపల్లి గ్రామంలో ఉన్న నర్సప్ప కుంటకు కొందరు వ్యక్తులు గండి పెట్టిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. తిప్పర్తి మండల ఐబీ ఏఈ శివరాం ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో నర్సప్ప కుంటకు కొందరు రైతులు తమ పొలాలు మునిగిపోతున్నాయని గండి పెట్టారు. తమకు సమాచారం అందడంతో సిబ్బందితో కలిసి వెళ్లి గండి పూడ్చామని తెలిపారు. గండి పెట్టిన వారిని గుర్తించి తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో, తిప్పర్తి తహసీల్దార్, ఆర్డీఓ నల్లగొండ, నీటిపారుదల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బోయ రాములు, ఉయ్యాల మల్లేష్, బోయ లక్ష్మయ్య, జన్నపాల యాదయ్య, వసుకుల శంకర్, జనపాల రాంబాబు, వడ్డెపల్లి ప్రభాకర్, మర్రి విజయ్‌లతోపాటు మరికొందరు ఉన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, పల్లపు బుద్ధుడు, జనపాల శ్రీను, కురుపాటి లింగయ్య పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న గుత్తా అమిత్‌రెడ్డి

ఊరూరా బోనాల వేడుకలు



మునుగోడు: బోనాలు తీసుకెళ్తున్న మహిళలు



నార్కట్‌పల్లి : బోనాలతో వస్తున్న మహిళలు

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో సోమవారం ఈదమ్మ బోనాల పండుగను ఆ గ్రామ రజక కులస్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. బోనాలను గ్రామ శివారులోని ఈదమ్మ-మడివేలు ఆలయంలో సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా నేరడ గ్రామంలో కాటమయ్య బోనాల పండుగను గౌడ కులస్తులు నిర్వహించుకున్నారు. డప్పుచప్పుళ్లతో బోనాలను గ్రామ శివారులోని కాటమయ్య గుడి వద్ద సమర్పించారు. వేడుకల్లో గుండెపురి చంద్రయ్య, అనగంటి గణేశ్, దూదిగామ అంజయ్య, లింగస్వామి పాల్గొన్నారు.

చెర్వుగట్టులో..

నార్కట్‌పల్లి : చెర్వుగట్టు గ్రామంలో సోమవారం బీరప్ప బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనంలో వండిన నైవేద్యాన్ని, పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ, పెద్దకుర్మ చీర యాదయ్య, చేకోజి దేవరి, గణేశ్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

పలివెల గ్రామంలో..

మునుగోడు: మండలంలోని పలివెల గ్రామంలో సోమవారం బీరప్ప బోనాల వేడుకలను ఆ గ్రామ కురుమ కులస్తులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పెద్ద కురుమ సీహెచ్ మల్లేష్, శేలోజి, గుత్తి గాలయ్య, గుజ్జ నర్సింహ, గుత్తి శేఖర్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

తేరట్‌పల్లిలో బీరప్ప బోనాలు

గట్టుప్పల్ : మండల పరిధిలోని తేరట్‌పల్లి, గట్టుప్పల్ గ్రామాల్లో కురుమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం బీరప్ప బోనాలు నిర్వహించారు. వేడుకల్లో బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ క్యామ మల్లేష్, మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మాజీ ఎంపీపీ అవ్వారి గీతా శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గొరిగె సత్తయ్య, కుండే వెంకటేష్, రావుల ఐలయ్య, బండ నరేందర్, బండ యాదయ్య, మలిగె జంగయ్య, అచ్చిన రాములు, బండ శ్రీకాంత్, మల్లిగే మల్లేష్ శ్రీనివాస్, కుండే సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల: పెద్దకాపర్తిలో ఈదమ్మ బోనాలను తీసుకెళ్తున్న మహిళలు



చిట్యాల: నేరడలో కాటమయ్య బోనాలతో మహిళలు



గట్టుప్పల్: తేరట్‌పల్లి గ్రామంలో..

గురుకులాల్లో వసతులు పక్కాగా ఉండాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

నకిరేకల్: ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో చదివే విద్యార్థులకు అన్ని రకాల వసతులు పక్కాగా ఉండాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం నకిరేకల్‌లోని మైనారిటీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల భవనం మొత్తం తిరిగి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు పరిశీలించారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత భవనంలో విద్యార్థులకు సరిపడా వసతులు లేవని, తక్షణమే పాఠశాలను అన్ని సౌకర్యాలు ఉన్న ఇతర భవనంలోకి మార్చాలని మైనారిటీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల రీజినల్ కోఆర్డినేటర్‌ను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ చందుపట్ల గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రూ.80 వేలు మంజూరు చేసినప్పటికీ పనులు పూర్తి కాకపోవడంపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ అశోక్‌రెడ్డి, నకిరేకల్ ఎంపీడీఓ వెకటేశ్వరరావు, తహసీల్దారు యాదగిరి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నరసింహ, ఏఈ మాధవి ఉన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

కట్టంగూర్ : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం అయిటిపాముల గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గది, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్నం మెత్తగా ఉండడాన్ని గమనించి సరైన మోతాదులో వంట వండాలని వంటవారిని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ అశోక్‌రెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్‌కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, డీటీ ఆల్‌బర్ ఫ్రాంక్లిన్, హెచ్‌ఎం శంకర్‌కుమార్ ఉన్నారు.



నకిరేకల్ : మైనారిటీ స్కూల్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రతి విద్యార్థి మొక్కలు నాటాలి

నల్లగొండ: పర్యావరణ పరిరక్షణకు ప్రతి విద్యార్థి మొక్కలు నాటాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం నల్లగొండలోని కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్ సందర్శించారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు చదువు ఒక్కటే మార్గం అని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనారెడ్డి పాల్గొన్నారు.

రేషన్ బియ్యం అక్రమంగా తరలించిన ముగ్గురికి జైలు శిక్ష

రామగిరి(నల్లగొండ): రేషన్ బియ్యం అక్రమంగా తరలించిన ముగ్గురికి జైలు శిక్ష విధిస్తూ స్పెషల్ మొబైల్ కోర్టు జడ్జి సౌందర్య సోమవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. ఎం. భిక్షం, రమేష్, భవానీ రేషన్ బియ్యం సేకరించి తిప్పర్తి మండలంలోని కాశివారిగూడెంలో నిల్వ ఉంచారు. నమ్మదగిన సమాచారం మేరకు 2019లో అప్పటి ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరుపరిచారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాధురి వాదనలతో ఏకీభవించిన జడ్జి సౌందర్య నిందితులకు ఆరు నెలలు జైలు శిక్ష రూ.1500 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

● నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్: ప్రదర్శన తిలకిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ : ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ జెడ్పీ హైస్కూల్‌లో సోమవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీఎల్‌ఎం మేళాను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఈ మేళాలో నకిరేకల్ మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు బోధన పరికరాలు, టీచర్ లెర్నింగ్ మెటీరియల్‌కు సంబంధించి 72 ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధన అభ్యసన సామగ్రి ఉపయోగించి చదువు చెప్పడం వల్ల విద్యార్థులకు అర్థవంతమైన విద్య అందుతుందన్నారు. ఎంఈఓ మేక నాగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ మేళాలో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, సీఐ వెంకటేశం, పాఠశాల కాంప్లెక్స్ హెచ్‌ఎం కోదాటి రాములు, మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్, కౌన్సిలర్ గద్దం స్వామి, నాయకులు లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, యాసారపు వెంకన్న పాల్గొన్నారు.

టీఎల్‌ఎంలతో మెరుగైన విద్యాబోధన

చిట్యాల: ఉపాధ్యాయులు టీఎల్‌ఎం(టీచర్ లెర్నింగ్ మెటీరియల్)తో విద్యా బోధన చేయడం వల్ల విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని చిట్యాల ఎంఈఓ పానుగోతు సైదానాయక్ అన్నారు. చిట్యాల జెడ్పీహెచ్ఎస్‌లో చిట్యాల మండల స్థాయి టీఎల్‌ఎం మేళాను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి పాఠశాలల ఉపాధ్యాయులు తయారు చేసిన టీఎల్‌ఎంలను సందర్శించారు. మండల స్థాయిలో ఉత్తమ టీఎల్‌ఎంలను తయారు చేసిన ఉపాధ్యాయులు ఎస్.విజయలక్ష్మి(వెలివినేడు), యం.చంద్రకళ(చిట్యాల), యస్.సతీష్‌కుమార్ (చిట్యాల), టి.భాగ్యలక్ష్మి(వనిపాకల), యం.ధనలక్ష్మి(చిన్నకాపర్తి), రెహానాకౌసర్(చిన్నకాపర్తి), సీహెచ్.దయాకర్(పిట్టంపల్లి), జాబీన్ సుల్తాన (చిట్యాల), ఏ.గీతా(చిట్యాల) జిల్లా స్థాయి టీఎల్ఎం మేళాకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు మాధవి, వెంకట్‌రెడ్డి, శ్రీనయ్యాచారి, ఉకేందర్‌రెడ్డి, కైసర్ సబీహా, రాంభూపాల్, సత్తయ్య. ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు బాదం భిక్షపతి, కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

చండూరు : విద్యార్థులకు పాఠాలు బోధించే విధానాల్లో భాగమే టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళా ముఖ్య ఉద్దేశమని ఎంఈఓ సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం చండూరు జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళాను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: విద్యార్థులకు అభ్యసనంపై ఆసక్తి పెంపొందిచడానికి ఉపాధ్యాయులు తయారు చేసిన బోధన అభ్యసన సామగ్రి(టీఎల్‌ఎం) మేళా మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం జరిగింది. ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, తహసీల్దార్ జమీరుద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరై మేళాను ప్రారంభించారు. మేళాలో మండలంలోని 24 ప్రాథమిక పాఠశాలల నుంచి 50 మంది ఉపాధ్యాయులు బోధనాభ్యసన సామగ్రితో పాల్గొన్నారు. అందులో నుంచి 10 ఉత్తమ బోధనాభ్యసన సామగ్రిని జిల్లాస్థాయికి ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి సైదులు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్‌చైర్మన్ నరిగె నర్సింహ, స్థానిక జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు కోట మల్లయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చామల నర్సయ్య పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి అర్థమయ్యేలా బోధించాలి

మునుగోడు: ప్రతి విద్యార్థికి ప్రతి పాఠం అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని ఎంఈఓ మల్లేషం కోరారు. సోమవారం మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన బోధన అభ్యసన సామగ్రి మేళాలో ఆయన పాల్గొని మాట్లాడారు, ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు తయారుచేసిన బోధన అభ్యాసన సామగ్రిని పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.అంజయ్య, ఎం.మురళి, వెంకట్‌రెడ్డి, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌ఆర్‌ఎస్ విధానం రద్దు చేయాలి



ధర్నాలో మాట్లాడుతున్న వీరారెడ్డి

నల్లగొండ టౌన్: అంగన్‌వాడీల్లో ఎఫ్‌ఆర్‌ఎస్(ఫేస్ రికగ్నేషన్ సిస్టం) విధానం రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆన్‌లైన్ విధానంలో సరైన నెట్‌వర్క్ లేక పేర్లు నమోదు కాకపోతే అంగన్‌వాడీ కేంద్రాలకు పోషకాహారం అందకుండా పోతోందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఆధార్ ధ్రువీకరణ ఎఫ్‌ఆర్‌ఎస్‌తో సంబంధం లేకుండా లబ్ధిదారులందరికీ నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్నారు. అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పాడిచేటి నాగమణి, పార్వతి, కె.విజయలక్ష్మి, మణెమ్మ, ప్రమీల, సరిత, దాడి అరుణ, పద్మ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

కట్టంగూర్ : గ్రామ పంచాయతీ వర్కర్లకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ఈదులూరు గ్రామంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో జరిగిన మండల 7వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పెంజర్ల సైదులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురారి మోహన్, టి వెంకటమ్మ, జీపీ కార్మికుల మండల అధ్యక్షుడు పొన్న అంజయ్య, రామలింగయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

ఎరువుల వినియోగం తగ్గించండి

మునుగోడు: రైతుల పంటల దిగుబడి కోసం అధికంగా ఎరువులు వినియోగించవద్దని మండల వ్యవసాయ అధికారి ఎస్.పద్మజ సూచించారు. సోమవారం మండలంలోని పులిపలుపుల గ్రామంలో ఓ రైతు నానో ఎరువుల ద్వారా సాగుచేస్తున్న పత్తి పంటను పలువురు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికంగా డీఏపీ, యూరియా వినియోగించడం వల్ల భూసారం తగ్గుతుంది తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. పంటల దిగుబడికి నానో డీఏపీ, నానో యూరియా వినియోగించాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ ఎం.నర్సింహ, రైతులు కమ్మంపాటి వెంకటయ్య, వరంగి సైదులు, భిక్షం, సింగం సత్తయ్య, నాగయ్య, లింగస్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న సేవలు చిరస్మరణీయం



నకిరేకల్ : మెయిన్ సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



నల్లగొండ టౌన్: కేక్ కట్ చేస్తున్న సంతోష్‌గౌడ్



మునుగోడు: నివాళులర్పిస్తున్న గౌడ కులస్తులు

నల్లగొండ టౌన్: బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 11 వార్డు కతాల్‌గూడెంలో పాపన్న గౌడ్ యూత్ అధ్యక్షుడు పాలకూరి సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్‌గౌడ్ కేక్ కటింగ్ చేసి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తండు సైదులుగౌడ్, మాదగోని శ్రీనివాస్ గౌడ్, దండెంపల్లి సత్తయ్యగౌడ్ విజయ్ , శ్రీనివాస్, కారింగు శ్రీనివాస్, కారింగ్ వెంకన్నలు పాల్గొన్నారు.

నకిరేకల్ : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ సేవలు చిరస్మరణీయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్‌లోని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మెయిన్ సెంటర్లో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీరేశం పాల్గొని మాట్లాడుతూ బహుజన రాజ్యం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహనీయుడని పాపన్నగౌడ్ అని కొనియాడారు. కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కొండ వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, గునగంటి రాజు, చౌగోని వెంకన్న, మల్లె బోయిన దశరథ, చౌగోని నాగయ్య, తండు వెంకన్న, కొండ పాండు, తదితరులు పాల్గొన్నారు.

నోములలో..

నోముల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని జరుపుకున్నారు. గౌడ సంఘం అధ్యక్షుడు గుండగోని జంగయ్యగౌడ్, మాజీ సర్పంచ్ బాదిన వెంకటరమణ, కొప్పు వెంకటేశ్వర్లు, రాచకొండ పాపులు, బాదిని సోమయ్య, రాచకొండ పెద్దులు, నర్సింగ్ వెంకన్న, దిండుగాల శ్రీను, రాజయ్య పాల్గొన్నారు.

గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో..

నకిరేకల్‌లోని సీపీఎం కార్యాలయంలో కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి జరుపుకున్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు గుడుగుంట్ల బుచ్చిరాములుగౌడ్, నాయకులు పోలిశెట్టి వీరయ్య, పుట్ట ముత్తిరాములు, పుట్ట జానయ్య పాల్గొన్నారు.

మర్రిగూడ : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గౌడ సంఘం నాయకులు పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా ఎంపీడీఓ కార్యాలయంలో పాపన్నగౌడ్ జయంతి వేడుకలు నిర్వహించారు. పాపన్నగౌడ్ చిత్రపటానికి ఎంపీడీఓ జి.చినమునయ్య, ఎంఈఓ బిట్టు శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో సూపరింటెండెంట్ యాకుబ్, సీనియర్ అసిస్టెంట్ పార్వతి, మాజీ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య పాల్గొన్నారు.

కట్టంగూర్ : బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను సోమవారం మండలంలోని ఈదులూరు, కట్టంగూర్, బొల్లేపల్లి, పరడ, అయిటిపాముల గ్రామాల్లో గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కట్టంగూర్‌లో పాపన్నగౌడ్ విగ్రహానికి గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యర్కల సత్తయ్యగౌడ్, కానుగు శ్రీను, యర్కల రవికుమార్, పి.యాదగిరి, గాదగోని వెంకన్న, యర్కల సత్తయ్య, నవీన్, శిగ శ్రీను ఉన్నారు.

నార్కట్‌పల్లి : సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను సోమవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, మాజీ ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, శ్రీనివాస్, వేముల నరసింహ, జేరిపోతుల భరత్, వేముల సత్తయ్య, బోయపల్లి శ్రీనివాస్, పుల్లెంల లింగయ్య, బోడ వెంకన్న, భిక్షం, రాములు, మహేష్, రామలింగయ్య, శ్రీనివాస్, మోహన్, అంజన్, నరసింహ, రవి, ప్రవీన్, తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: పాపన్న జయంతిని మునుగోడు మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోలగోని సత్యం గౌడ్, మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్యగౌడ్, గుర్జ నర్సింహగౌడ్, బొడ్డు నాగరాజు గౌడ్, నకరకంటి యాదయ్య గౌడ్, గురిజ రామచంద్రం, దేశిడి యాదయ్యగౌడ్, మాదగోని రాజేష్‌గౌడ్, ఈదులకంటి కై లాస్ గౌడ్, ఐతగోని విజయ్‌గౌడ్, జాజుల స్వామి గౌడ్, సత్యనారాయణ గౌడ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

కనగల్: మండలంలోని దోరెపల్లి గ్రామంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మహనీయుల ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దాసరి యాదగిరి, వేమిరెడ్డి రవీందర్ రెడ్డి, సైదులు గౌడ్, అయితగోని నరేందర్ గౌడ్, శంకర్ గౌడ్, కొండ రామచంద్రుగౌడ్, విజయ్, విక్రమ్, మురళి, బాలరాజు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కట్టంగూర్ : పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న గౌడసంఘం నాయకులు



మర్రిగూడ : పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

సంక్షిప్త సమాచారం

ఏఓకు వినతి

చండూరు : పట్టణంలోని మార్కెట్ యార్డులో అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని కోరుతూ బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు పందుల సత్యం సోమవారం చండూరు ఆర్డీఓ కార్యాలయ ఏఓ దుర్గకు వినతిపత్రం అందించారు. ఆయన వెంట వీరేశం, .ఓంకారం, వెంకన్న, ఆంజనేయులు, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

శాలిగౌరారం: ఇటీవల రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడిన మండల కేంద్రానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు బండారు మహేశ్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు కల్లూరి నాగరాజు రూ.10 వేలు, అతడి సోదరుడు సతీష్ రూ.5 వేలు అందించారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు కల్లూరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

నల్లగొండ టూటౌన్: వీధి కుక్కల బారి నుంచి ప్రజలను కాపాడాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠికి బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమన్యు శ్రీనివాస్, బోనగిరి దేవేందర్, సింగం రామ్మోహన్, లోడంగి గోవర్ధన్, రావుల శ్రీనివాస రెడ్డి, గున్‌రెడ్డి యుగంధర్‌రెడ్డి, జమాల్ ఖాద్రి, కందుల లక్ష్మయ్య, పేర్ల అశోక్‌లు ఉన్నారు.

ఎన్నికలకు సమాయత్తం కావాలి

కనగల్ : రానున్న స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి అన్నారు. సోమవారం కనగల్‌లో చిలకరాజు రాములు అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి గంట సత్యనారాయణ, జినుకుంట్ల ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయాలి

నార్కట్‌పల్లి : సీపీఎస్ రద్దు కోరుతూ హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు మండల శాఖ అధ్యక్షుడు ఏనుగుల శ్రీనివాస్‌రెడ్డి, మండల కార్యదర్శి సామ రామచంద్రారెడ్డి తెలిపారు, సోమవారం మండల కేంద్రంలో మహాధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు.

మునుగోడు: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో టీఎస్ పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాకు ఉపాధ్యాయులు భారీగా తరలిరావాలని సంఘం మండల అధ్యక్షుడు సయ్యద్ యూసుఫ్‌పాష కోరారు. సోమవారం మునుగోడులో ధర్నా పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు.

బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి(నల్లగొండ): ఆదివాసీ-హక్కులు కార్పొరేటీకరణ, కగార్ హత్యాకాండ-కాల్పుల విరమణపై ఈ నెల 24న వరంగల్‌లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సాంఘిక వేదిక ఉమ్మడి నల్లగొండ జిల్లా సమన్వయకర్త సీహెచ్.సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. నల్లగొండ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో బహిరంగ సభ పోస్టర్‌ను సోమవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, బొట్టు రామచంద్రయ్య, ఇందూరు సాగర్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నరసింహ, దాడి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజగోపాల్‌రెడ్డితోనే అభివృద్ధి

మునుగోడు: ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చొరవతోనే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందుతోందని చండూరు మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు మాట్లాడారు. రాజగోపాల్‌రెడ్డిని విమర్శించే స్థాయి ప్రభాకర్‌రెడ్డికి లేదన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మాజీ సర్పంచ్‌లు బూడిద లింగయ్యయాదవ్, జాల వెంకన్న, దేశిడి యాదయ్య గౌడ్, నకరకంటి యాదయ్య, పందుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.